ఆంధ్రభూమి వినోదవార్తాసంచిక

ఆదివారం, 6-9-1964

గడచిన రోజులు

(గతవారం తరువాయి)

(20)

శ్రీ సుభాస్ చంద్రబోస్ అన్నగారు శ్రీ శరత్ చంద్రబోసు. ఆరోజుల్లో "బోసు సోదరు" విద్వరూ తీవ్ర వాదులు. సుభాస్ బోసు ఐ. సి. యస్. ప్యాసై బరహంపూరు లోనో, కటక్ లోనో సబ్ కలెక్టరుగా చేస్తూండి, తమ తనదవికి రాజీనామా యిచ్చి జాతీయోద్యమంలో చేరారు. ఇక శ్రీ శరత్ చంద్రబోసు కలకత్తాలో పేరెన్నికగన్న లాయరు. నెలకు 80,40 వేల సంపాదించేవాడని ప్రతీతి. కాని ఒక్కపైసా కూడ ఏ బ్యాంకులోనూ కనిపించేది కాదట. ఈ ధనమంతా బెంగాలులో విప్లవోద్యమ నిర్వహణకు ఖర్చవుతూ వుండేది. గవర్నమెంటు ఈ డబ్బును గురించి ఆరా తీసినా ఏమీ ఇదమిద్ధంగా తేలలేదు. సుభాస్ బాబు ముందుకు వొచ్చుకుపోయి పార్టీలను తయారు చేస్తూంటే శరత్ బాబు వెనకవుండి శరత్ తంత్రికలను కురిపించినట్లు ధనాన్ని చెదజల్లి కావలసిన ఏర్పాట్లు చేస్తుండేవారు.

శ్రీ శరత్ చంద్రబోసు

అప్పుడు నేను మద్రాసు విద్యార్థి సంఘానికి కార్యదర్శిగా ఉన్నాను. శరత్ బాబు ఉదకమండలం నుండి విడుదలయి వస్తున్నట్లు జ్ఞాపకం, మద్రాసు సెంట్రల్ లో విశ్రాంతి గదిలో కూర్చొని వున్నారు. ఆ సాయంత్రం మూడు గంటలకు ఆయనను కలుసుకున్నాం. మళ్ళీ రాత్రి 8 గంటకు ఆయన కలకత్తా వెళ్ళుటకు పోవాలి. అప్పుడు ఇంత [illegible] తలపిడిగా [illegible] మీటింగు పెట్టగలం అనేవన్నారు. ఈ మీటింగు పూర్వం రాయపేటలో పేటుర్సురోడ్డులో వున్న కాంగ్రెసు హోటలో పెట్టాము. లోపలా బయటా అంతా విద్యార్థులతో క్రిక్కిరిసిపోయింది ఆయన ఉపన్యాసాలు గుర్తు లేవు గాని ఆయన అన్న ఒకమాట ఇప్పటికీ గుర్తుంది. రెండుగంటల వ్యవధిలో ఇరతమందిని ఎలాపోగుచెయ్యగలిగారు. అని ఆశ్చర్యపడ్డా రాయన "అది మీ గొప్పదనమే" అని నవినయంగా సమాధానం చెప్పాము.

అయితే మా సంఘంలో ఒక కిటుకుంది. ప్రతి హాస్టలులోనూ చురుకుగా పనిచేసే ప్రతినిధులున్నారు. వాళ్ళకు ఫోనుచెయ్యగానే ఆయా హాస్టళ్ళలో వాళ్ళు టముకు వేసేవారు. పావుగంటలో బస్సు దగ్గర, అరగంటలో సమావేశస్థలందగ్గరా హాజరు!

మళ్ళీ తరువాత చాలా ఏళ్ళకు శరత్ చంద్రబోసును చూసే భాగ్యం కలిగింది. అప్పటికప్పుడే కాంగ్రెసు ప్రభుత్వం కేంద్రంలో రావడం, వారు మంత్రికావడం, రాజీనామా చెయ్యడం జరిగిపోయి, హృదయంవల్ల విశ్రాంతి తీసుకుంటున్నారు. మెల్లో రుద్రాక్ష మాలలు వగైరాలతో యోగిలాగా కనిపించారు. "ఊరికే ఆరోగ్యం పరామర్శించి వచ్చేశారు. తరువాత ఆయన పోయారు.

శ్రీ సుభాసుబాబు అన్నగారు జీవించి వుండగానే విమాన ప్రమాదంలో మరణించారు. బోసు సోదరులు తీవ్ర విప్లవము బెంగాలులో లేదు. వీరిద్దరూ ఎంత విప్లవవాదులో అంత దైవభక్తులు కర్మయోగులు! వారికి లభించిన మనశ్శాంతి నిష్కామంగా చేసే ప్రజాసేవలో నుంచే కలగుతుంది

శ్రీ యం. యన్. రాయ్

మేము విద్యార్థి దశలో వుండగానే శ్రీ యం. యన్. రాయ్ మన దేశానికి రావటం, కాంగ్రెసులో చేరటం జరిగింది. శ్రీ రాయ్ అంటే రష్యను విప్లవంలో లెనిన్‌కు కుడిభుజంగా వుండి, అంతర్జాతీయ కమ్యూనిస్టు పార్టీలో ప్రముఖ పాత్ర వహించారు. అశేష మీరు వేషాలలో ప్రపంచమంతా తిరిగారు. వారు 15 16 సంవత్సరాల వయస్సప్పుడే దేశాన్ని విడిచి పరదేశాలకు వెళ్ళి యితర దేశాల అభ్యుదయవాదులతో ముఖ్యంగా యూరపు దేశాలలో మన భారత స్వాతంత్ర్య సమస్యను గురించి చర్చించారు ప్రచారం చేశారు.

బ్రిటిషువారు, ఫ్రెంచివారు మనల్ని వలస దేశంగా చేసి పాలించారుగదా! ఆ తల్లిజాతంతా మనపాలిటి శత్రువులు కాబట్టి ఫ్రాన్సు జర్మనీ, తదితర యూరపు దేశాలలో ఎంతోమంది అభ్యుదయ వాదులు ప్రపంచశాంతికి, వలస రాజ్య ప్రజల కళ్యాణానికి ఎలా తోడ్పడగలమా అని ఆలోచిస్తూ కృషి చేస్తూనే వుండేవారు. మార్క్స్, ఏంజెల్స్ విప్లవ సిద్ధాంతాలకు మూలపురుషులు. లెనిన్ వారి అడుగుజాడల్లోనడిచి రష్యన్ విప్లవాన్ని నడిపించారు. అటువంటి లెనిన్‌కు కుడిభుజంగా పనిచేశారు శ్రీ రాయ్. క్రమజీవుల రాజ్యాన్ని స్థాపించే అవకాశం ప్రపంచ చరిత్రలోనే మొదటగా రష్యాలో లభించింది. అదేపద్ధతి రాజ్యాలను ప్రపంచమంతా వ్యాపింపచేసేవుద్దేశ్యంతో "కమ్యూనిస్టు ఇంటర్నేషనల్" ను స్థాపించారు. ఈ అంతర్జాతీయ సంస్థలో రాయ్ చాలా కాలం ముఖ్యమైన పాత్ర వహించారు.

లెనిన్ చెప్పిందే నిజమైంది

ఇంత పెద్ద సిద్ధాంతవాది రాయ్ మన దేశం విషయంలోనూ, గాంధీజీ విషయంలోనూ ఎలా పొరపడ్డాడో అప్పటి ఆయన రాతలుచూస్తే తెలుస్తుంది. "ఇండియాలో విప్లవానికి గాంధీ సారథ్యం వహిస్తాడని" లెనిన్ చెప్పినా రాయ్ అంగీకరించలేదు అలా జరిగదనీ, ఆసారథ్యం తాను వహిస్తానని అన్నానని రాయ్ వ్రాశాడు కూడ. చివరకు లెనిన్ జ్యోతిష్యం నిజమైందే అంతేకాదు. తరువాత క్రమంగా రాయ్ చాలా మారిస్తాడు, చివరకు దౌర్జన్యవర్తులనువదలి ప్రజాస్వామ్య పద్ధతులలోనే మనదేశంలో ఉద్యమాలు నడపాలనే నిర్ణయానికి వచ్చారు. తరువాత "హ్యూమనిస్టు"గా పేరొంది. పరిపక్వమైన తన సిద్ధాంతాలను గూర్చి ఎన్నో పుస్తకాల ద్వారా ప్రచారంచేశారు. రాయ్ స్వతంత్ర విధానా వాహకంగా

డాక్టర్ పి. తిరుమలరావు

ఉండేవారు. ఒక చిన్న భావాన్ని అనేక విధాలుగా అభివృద్ధి చేశారు, ఒక పెద్ద గ్రంథమే రాయగల సమర్థుడు. అలాగే రాసేవారుకూడాను.

నాకాలేజీ రోజుల్లోనే ఆయనమద్రాసులో ఒకమాటు విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. తెల్లని లాల్చీ, పైజామా ఖద్దరుటోపీతో వివేకజ్వాలలతో పరువున చెదిన ఆయన మనస్సులోంచివచ్చే పదజాలం వినటానికి ఎంతోయింపుగా వుండేది. జర్మనీలో నాజీజానికి అంత ప్రతిష్ఠ ఎలా వచ్చిందో ఆయనచెప్పారు. మొదటి ప్రపంచయుద్ధ భీభత్సంలో జర్మనీ చితికిపోయి కడు సామాన్యప్రజా నీకం రోజులు గడపటమే కష్టమైపోయి, నానా అగచాట్లుపడ్డారు. హెర్లిన్‌లో ఒక వైపున ధనికవర్గానికి చెందినవారు పొట్టలు పట్టకుండా తిని, తాగి, తందనాలు తొక్కుతూంటే, రెండో వీధిలో తిండి మెతుకులేకుండా కుక్కలతోపోట్లాడే జనాభా వేనకువేలుండేది. ఇట్లాంటి అమానుష, దుర్భర పరిస్థితి నుండి రక్షించే శీరుతో హిట్లరు నియంతృత్వముమీదపొంది బలపడింది.

స్వరాజ్యం రావడానికి 10 ఏళ్ళ ముందు శ్రీ రాయ్ చెప్పినమాటలవి. స్వరాజ్యం వచ్చికూడ 17 ఏళ్ళయింది. అయినా మనం యింకా దేశంలో ఆకలి మంటల సమస్యను చల్లార్చలేకపోయినందుకు విచారించాలి. ప్రపంచంలో దాదాపు 1500 మిలియన్ల జనాభాను- అంటే దాదాపు సగం జనాభాను- వేచిస్తున్న ధనికులయినా, యీ ఆకలి మీద మనం యుద్ధం ప్రకటించి యీ మంటలను చల్లార్చకపోతే ఏ సంఘమూ-వింత ప్రాచీనమైన దైనా- తమ నాగరికతను గూర్చి గర్వపడటానికి వీలులేదు. జాతిసంతామన అజ్ఞాతురుల సమస్యను గూర్చి జాగరికులను చేసి, దీనిని పరిష్కరించే దీక్షను పాదు కొల్పాలంటే- వారానికి ఒక్క సారైనా దేశంలో ప్రతి పౌరుడు ఆకలిబాధంటే ఏమిటో చవిచూడాలేమో....! ఆసుపత్రులకు వస్తున్న పిల్లల జనాభాలో సూటికి అరవై వంతులు సరైనా ఆహారం లేక వ్యాధిగ్రస్తులైనవారే! దేశంలో కొనసాగుతున్న ఈ పరిస్థితి చూస్తోంటే, దాదాపు 25 సం॥ క్రితం నియంతృత్వ జర్మనీని గూర్చి శ్రీ యం. యన్. రాయ్ చెప్పిన మాటలు జ్ఞాపకానికొస్తున్నాయి. మనం ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలంటే- ఈ ఆకలి మంటలను చల్లార్చటము ప్రాథమిక అవసరము.

అయితే ఇప్పుడిప్పుడే మనం ఆహార సమస్యకు ప్రాధాన్యమిస్తున్నాము. పిటి. విద్యుచ్ఛక్తి పథకాలతో ప్రాజెక్టులతో దేశాన్ని సస్యశ్యామలం చెయ్యటానికి కృషి చేస్తున్నాము. కాని అంతులేని వేగంతో పెరిగే జనాభా ముందర ఈ ప్రాజెక్టుల ఫలితాలన్నీ సూర్యుడి ముందు దివిటీలాగ వెలా వెలా పోతున్నాయి. ఈ గడ్డు సమస్యకు త్వరలోనే ఒక పరిష్కారము కనిపెట్టిన నాడు ఈ విషయమై హెచ్చరించిన శ్రీ రాయ్ ఆత్మకుశాంతి కలిగిస్తామని ఆశిస్తున్నాను!

విద్యార్థి మహాసభలు

ఆరోజుల్లో నేమద్రాసు విద్యార్థిసంఘం ఆహ్వానసంఘంగా మూడవ అఖిలభారత విద్యార్థి మహాసభలు ఏర్పాటుచేశాం. దాంకి కామ్రేడ్ యం. ఆర్. మసానీ అధ్యక్షుడిగా వచ్చాడు. విద్యార్థి లోకంలో కూడకమూ నిస్టులుచురుకుగా పనిచేసేవారు, అయితే సిద్ధాంత విభేదాలేవీ లేకుండా అన్ని పక్షాలవారూ జాతీయవాదులుగా పనిచేసేవారము. ఎవరు ఎరుపు, ఎవరుకాదు అని విచక్షణగా చూచేవారికిగాని ఆతేడాలు తెల్సేవి కావు, ఈ శిక్షణ అఖిలభారత విద్యార్థి సభనుగూర్చి నాకు మనస్సులో నాటుకున్నవి రెండే రెండు విషయాలు: ఒకటి మాగురువుగారైన కీ. శే. డాక్టర్ సి. ఆర్. కృష్ణస్వామిగారి సలహా. రండోది, కామ్రేడ్ మసానీ సభను రెండో రోజున రద్దుచెయ్యడము. వీటి వివరాలు మనవిచేస్తాను.

అది విద్యార్థి జాతీయ మహాసభ, అన్నిరంగాల జాగరితమయితేగాని, స్వతంత్రోద్యమం ఎలా ముందుకు సాగుతుంది? అని ఆలోచించేవాళ్ళము అందరమును, ఆనాటికి ఈ నాటికి విద్యార్థులు రాజకీయాల్లో పాల్గొనాలా పాల్గొనకూడదా అని ఎవరూ ఇతమిద్ధంగా తేల్చినవారులేరు. కానిమేమంతా పాల్గొనాలి అన్న వాదనకు చెందినవాళ్ళము, అప్పుడు నేనూ, నాతోపాటు మెడికలు స్కూలులో చదువుతున్న కన్నడ సహోదరుడు శ్రీ వసంత శెట్టి కలిసి డా॥ కృష్ణస్వామిగారి వద్దకు సభకు చందానిగురించివెళ్ళాము ఆయనమద్రాసులో పేరెన్నికగన్న శస్త్రవైద్యులు క్రిందటిరోజు చాలా పేదలకు మైనదాలరంగాచాలగారితిస్యులు. డా॥ కృష్ణస్వామిగారు హాస్పిటల్ లో ఆనరికి నర్జనుగానేవుంటూ ప్రయివేటు నర్సింగు హోం నడుపుతూ వుండేవారు కాబట్టి ఆయన వద్దకుచందానుగురించివెళ్ళాము మంచి సంస్కారమున్న మనిషి. చెప్పే రెండుముక్కలు గట్టిగా చురుకుగా చెప్పేవారేమో, అవిఇంకాగుర్తున్నాయి వారికి తెలుగుకూడా బాగా చదవటం రాయటంవచ్చును. "ఏమిటోయ్ ఆలిండియా స్టూడెంటు కాన్సర్సా? మీ రెండుకు ఇలాపైసా వృథాచేస్తున్నారు? మీ తలిదండ్రులు మీకు మెడికల్ కాలేజీలో చదువుకోమని డబ్బుపంపిస్తున్నారా, ఇక తిరుగుళ్ళుతిరుగుతూ కాన్సర్సులు పెట్టడానికా? విద్యార్థులు గదా మీకు యీ కాన్సర్సులలో ఏమిటి మీకు "కన్సర్ చేసేది, ఆలోచించేది! ఇంటికి పోయి బుద్ధిగా చదువుకోండి. మీకు పదిరూపాయలు యివ్వలేకకాదు, కాసే యివ్వదలచలేదు. పోయిచదువుకోండి? అని ప్రేమపూర్వకంగాను, దృఢంగానూ చెప్పారు.

ఏనాడూ విద్యార్థుల కర్తవ్యాన్ని గుర్తుచేసే ఈ ఉపదేశం అందరికీ శిరోధార్యం అనటంలో సందేహంలేదు. స్వతంత్రము వచ్చాక విద్యార్థులు తమ తమ శాస్త్రాలలో పారంగతులైతేనే జాతికి ఎక్కువ సేవ చేయగలుగుతారు. అప్పటి ఉద్యమాల్లో తలమునకలయిన నాకు ఈ సలహాను నిపార్సుచేసే అర్హత లేదంటారేమో మరి ఈనాటి విద్యార్థులు!

(ఇంకావుంది)

బియ్యానికి కయ్యం

అవుతోంది బియ్యానికి కయ్యం
అనలేదీ నేడు మనలో నెయ్యం!
అందుకున్నాం నిన్ననే బియ్యం
బిందుకేంటి, మందుకేనాలేవు బియ్యం.
ఏమైంది నిన్నటి మన నెయ్యం?
ఇంటింటా పెరిగిందీ నాడు కయ్యం!
చీకుతోంది పాప బొటనవ్రేలు
చేపేలేదు అమ్మచంటిలో పాలు,
చంటిది పెట్టందొక పెనుబొబ్బ
అంటుకున్నది అమ్మ దాన్నొక దెబ్బ.
పాపకూ, అమ్మకూ కారాయి కన్నీళ్లు,
పాపం! ఏంచేస్తారు మరి వాళ్లు?
అబ్బాయి ఏడ్చాడు అమ్మా అన్నం!
అమ్మ అన్నది "ఎక్కడెయ్యాలిరా కన్నం"?
పట్టిందా యేంట్రా నీకు దయ ం?
పడుకోవెధవా! లేవింట్లో బియ్యం!
నిర్ణయించారు బియ్యానికి ధరలు,
నిజానికి మంచివాళ్లు మన దొరలు!
కట్టేశారు మొత్తం బియ్యం మరలు,
నట్టడవి పాలాయె మన మొరలు!
పెట్టారు కొద్దీ గొప్పా చౌకడిపోలు,
కట్టారు జనం వేలకొద్దీ క్యూలు!
క్యూలో నిలవలేక ముసలిది చచ్చింది!
క్లూదొరకని కొత్త చిక్కొకటి వచ్చింది!!
మూడొద్దులు చేయాలి ముసలిదానికి!
పడదొరుకుతాయి బియ్యం దినానికి!!
ఎప్పటినుండో, క్యూలో ఉన్నాడొక దర్జీ,
ఇప్పుడేవచ్చి దూరాడొక సర్దార్జీ!
పోనీ! అన్నాం క్యూలో ఒకరిద్దరు,
ఖూనీలైనాయి! పొడుచుకొని చచ్చారిద్దరు!
అన్నాడొక పెద్దమనిషి "పాపం! చేరారుస్వర్గం!
ఆహారసమస్యా పరిష్కారానికిదే మంచిమార్గం!!"

— వై. జోజి

తిరుగుడు తలపులు

ఆహారసమస్య పత్రికలలో పెరిగిపోయి, 'హైదరాబాద్ బంద్' ఉద్యమం ప్రారంభమయింది. సత్యాగ్రహానికి మరోపేరు 'బంద్' కావచ్చు. తిండిలేకుండా ప్రజలు గోలపెడుతున్నప్పుడు తిండి ఎందుకులేదని 'బంద్' అని అల్లరిచేస్తే ప్రయోజనం ఏమిటి అనిపిస్తుంది. తిండిపూర్తిగా లేకపోతే జానాదళత అదే జీవితం "బంద్". అయిపోతుంది. దీనికోసం ఉద్యమం అక్కర్లేదేమో! అసలు యీ 'బంద్' ఉద్యమాలు చాలాకాలంనుంచి అనేక రీతుల్లో కనిపిస్తాయి. ప్రియుడు కావలసినవాడి తెచ్చి యివ్వకపోతే ప్రేయసి

పోతుకూచి సాంబశివరావు

మాట్లాడడం 'బంద్'సేసి అలక పాన్పు మీద పవ్వళిస్తుంది. చిన్నప్పుడు కోపం వచ్చే పిల్లలు భోజనం 'బంద్'చేసి అలిగి కూర్చుంటారు. కాంగ్రెసులో చేరిన వారు విదేశీ బట్టలు కట్టడం 'బంద్', దొంగతనాలుచేసినవారిని జైలు లో 'బంద్', ఆదివారాలు వస్తే భార్యలు భర్తలను యిళ్ళలో 'బంద్' చేస్తారు. ఒక్కపూటైనా ఎదురుగుండా కూర్చోకూడదా అని ఒకటే సాధింపు. అల్లుడికి సరదాలు తీర్చనంటే పెళ్లాన్ని కాపురానికి పిలవకుండా 'బంద్'. కార్మికులు అల్లరిచేస్తే యజమానులు దుకాణాలు, ఫ్యాక్టరీలు 'బంద్' చేసేస్తారని భయపెడతారు, కీర్తి ఎక్కువ వచ్చేసిందని గర్వపడే మహాకవులకు కవిత్వం 'బంద్' అయిపోతుంది. ఉన్నధనం ఎలా ఖర్చు పెట్టుకోవాలో అనుకునేవారికి మీదస్సు 'బంద్' అవుతుంది. నదుల్లో వేసవి కాలం నీరు 'బంద్'. నగరాల్లో అన్ని కాలాల్లో మంచినీరు 'బంద్'- ఏనీరు కాగాలో తెలియదు-ప్రత్యేకంగా నడిపే సారికొంపలు 'బంద్'. జూదం, మద్యపానం 'బంద్'. వీధుల్లో తిరిగే ఇళ్ళకు, పందులు; బిచ్చగాళ్లు తమ స్వేచ్ఛా జీవితాలు 'బంద్' అయినట్లు బాధపడడం నిజం? మ్యునిసిపాలీ వారివల్ల, జిల్లా ఒక్కొక్క పరిస్థితిలో ఒక్కొక్కటి 'బంద్'అవుతుంది. కొన్ని మావాటలు పరిస్థితులవల్ల, మరి కొన్ని తప్పనిసరి పరిస్థితులవల్ల బంద్ అవుతున్నాయి. పిల్లలు కనడం బంద్ చేయాలని ఒకాయన ఆపరేషను చేసుకుంటే, వాళ్ళ ఆవిడకు పిల్లలు పుట్టారట! తర్వాత వాళ్ళ ఆవిడకు ఆపరేషన్ చేస్తే, అప్పుడూ బంద్ కాక, పిల్లలు పుట్టేరట! ఇక్కడ బంద్ ఉద్యమం ఫలించలేదు. అసలు భారత దేశంలో కుటుంబ నియంత్రణ-ఉద్యమం-ఎలాగా సఫలత కావడానికి పిల్లేకపోతోంది.

బంద్ ఉద్యమానికి వ్యతిరేకంగా ఖుల్లా, ఉద్యమంకూడా వాడుకలో వుంది. అన్ని తెరిచేస్యెయండి!! కిటికీలు తెరిస్తే బాగా గాలి వీస్తుంది. విజయవాడలో యింటి కిటికీలు తెరిస్తే మురికి కాల్వల వాసన ఎదురొస్తుంది. భార్యాభర్తల పడకగది తలుపులు చచ్చినా ఖుల్లా, చేయడానికి వారు యిష్టపడరు. పాశ్చాత్యదేశాలలో కొన్ని

(మిగతా 5వ పేజీలో)

కడుపు పండిన కమల

అనుమానిస్తూనే దగ్గరగా వేసి ఉన్నా తలుపు నెట్టి లోపలికి అడుగుపెట్టేడు మూర్తి. కూర్చున్న వాళ్ళంతా తడబాటు కొద్దీ గబగబాలేచి వంటయింటి దొడ్లోకి తుళ్లుమన్నారు. గాజుల గలగలలు .. పట్టుకోకలు రాచుకొన్న గరగరలు .. చకితచకిత నయనాలలో సిగ్గుదొంతరలు . . . సన్నజాజుల ఘుమఘుమలు. . . ఓక్షణం మూర్తి కళ్ళముందు ఇంద్రధనుస్సులు నాట్యంచేసినట్టయింది. మెఱుపులు తళుక్కుమని మెరిసి మబ్బుచాటుకు తప్పుకున్నట్టయింది!

"ఏమిటి విశేషం. . .?" అన్నట్టు అర్థాంగి కళ్ళలోకి చూశాడు మూర్తి.

ఎదురుగా మంచంమీద నిద్రపోతున్న

కథానిక

పాపను చూపించి చిలిపిగా నవ్వింది పద్మ.

"ఇప్పుడే వస్తానుండండ"ని జాలిగాణ్ణి చేతికందించి అతిథి మర్యాదలకు వంట యింట్లోకి పరుగెత్తింది.

పాపను చూస్తూ. . . చొక్కాబిడవడం కూడా మర్చిపోయిన మూర్తి జాలిగాడి పలకరింపుతో మామూలు మనిషి అయ్యాడు.

"నాన్నా....నాన్నా" అంటూ టేబులోని బిస్కట్ పొట్లాన్ని బయటికి లాగేడు బాబు.

అర్థాంగిని కేకవేసినాలాభంలేదని.... జాలిగాణ్ణి క్రిందికి దింపి... చొక్కా వంకెకు దగిలించి... ఈ జీతైర్ పాప మంచం తగ్గరగా లాక్కొని చతికిలబడ్డాడు మూర్తి. బిస్కట్లు పని పట్టడంలో మునిగిపోయాడు బాబు.... తండ్రి ఓలికి పోకుండానే.

రోజూ యీ సరికి ఎదురుదెబ్బగా వచ్చి కాఫీ అందించేది పద్మ. ఆఫీసు పనిలో మునిగిపోయిన ఆతనిహృదయానికి ప్రియురాలి చిఱునవ్వులు ఉపశాంతిని కలిగించేది. ఇద్దరూ నువ్వుత్తుణ్ణి ఆడిస్తూ వాడి తొక్కు పల్కులికిమురిసిపోయేవాళ్ళు. ఆతిథుల రాకతో మూర్తికి ఆ యోగం కాస్తా తప్పిపోయింది.

వంటయింట్లో పరిచితమైనగొంతేదో విన్పించింది. "ఏవరా.. " అని ఆలోచిస్తుంటే కాఫీ కప్పుతో ప్రత్యక్షమయింది పద్మ. వెనుదిరిగిన అర్థాంగి పైటకొంగు పట్టుకొని ..." ఎవరన్నట్టు" ప్రశ్నించాడు మూర్తి కళ్ళతోనే.

"కమలా వాళ్ళు వచ్చారు. వాళ్ళింటికి పోతూ చెప్పిపోదామని వచ్చింది. చెవిలో చెప్పినట్లు చెప్పింది పద్మ మెల్లగా.

ఆ పేరు వినేసరికి మూర్తి ఉలిక్కిపడ్డాడు. "కమల వచ్చిందా...? కమల ఏచేతో జ్ఞాపకాలు అతని మస్తిష్కంలో ఒక్క సారి మురిసినయ్.

తన వైపు తదేక దీక్షగా చూస్తున్న ప్రియురాలి కళ్ళల్లో చిలిపితనం...."మీ రహస్యాలన్నీ నాకు తెలుసులే! అన్న బెదరింపూ కన్పించే సరికి మూర్తి దోషిలా ఫీలయి" తేలుగుట్టిన దొంగకు మళ్లే కాఫీ చప్పరించటం మొదలెట్టేడు....అర్థాంగి పైటకొంగువదలి. మీ కూతురు... అదుగో చూడండని అప్పుడే నిద్రమత్తుతులో ప్రక్కకుపొర్లుతున్న పాపవైపు చూపించి నవ్వుకొంటూ వంట యింట్లోకి వెళ్ళింది పద్మ.

మూర్తికి గుండె జల్లుమన్నది. ఓ అటంబాంబు విసిరినట్టయింది.

ఆ పాప .. మంచం మీద అమాయకంగా నిద్రపోతున్న ఆ పాలబుగ్గల పసిపాప తన కూతురా....!

కమల ...! పాప .. !

—ఏదో రహస్యం అర్థమైనట్టయి సమన్వయం దొరికింది మూర్తి హృదయానికి.

కాఫీ త్రాగి పాపవైపు చూస్తూ ఎంతసేపు కూర్చున్నాడో అతనికే తెలీదు. బాలిగాడు .. తండ్రి వలకక పోయేసరికి... బిస్కట్టు పొట్లాన్నితడుచుకొంటూ వంట యింట్లోకి ఎస్సడో జారుకొన్నాడు.

సూరీడి ఏటవాలు పసిడి కిరణాలకు తళుకు లీనుతున్న బాదమాకులు వైగాలికి మెల్లగా కదిలినయ్. పాప పాలబుగ్గలపైన లేత పెదవులమధ్య....చిన్న నవ్వు తెర... ఓక్షణం ఉండి మాయమయింది. ఆ చల్లగాలి జోల పాటలో మైమఱచి నిద్రపోతున్నది పాప. మంద మందంగా విన్పిస్తున్న ఆ పసిడి లొమ్ము ఉచ్ఛ్వాస నిశ్వాసాలు .... మూర్తిలో అనిర్వచనీయమైన ఆనందాన్ని రేకెత్తించి... ఆత్మీయతనింపి పులకింపజేశాయి. హృదయం వాత్సల్య పూరితమై తన్మయమై పోయింది.

ప్రక్యూషంలా మెరిసి పోతున్న ఆ పసికందును చూసినకొద్దీ .... ఎన్నెన్నో ఆలోచనలు.... ఏవేవో గత స్మృతులు మొదటిలో మెదలి క్రమంగా కమల గుర్తుకు వచ్చింది అతనికి.

* * *

పెద్దింట్లో పుట్టిన కమల ఇరవై వేల నగదుతో... పాతిక కాకాల కట్నంతో అత్తవారింటికి వెళ్ళింది. పెద్దమేళా... పిలిస్తే పలికే పనివాళ్ళూ.... అత్తా.... ఆడబడుచులూ.... అంతా పచ్చ పచ్చగానే ఉంది. ఎన్ని సుఖాలున్నా.... భోగాలనుభవిస్తున్నా పదేళ్ళ కాపురంలో భంగపాటే కన్పించిందికమలకు.

భర్త మాటి మాటికీ 'కట్నం డబ్బు తెమ్మ'ని సూటి పోటీలతో ఎత్తి పొడిచేవాడు. తండ్రేమో. అడిగినపుడల్లా 'ని కడుపున కాయ కాస్తే.... ఇప్పటికప్పుడిచ్చేస్తానని వాయిదా వేసేవాడు. అత్త కాపీదా పిల్లి మీదా పెట్టి తన గొడ్డాలి తనాన్ని ఆడేవించేది. పిల్లాతల్లితో ఇంటినిండా ఉన్న ఆడబడుచులు చూపే తిరస్కారానికి అంతే లేదు. ఆ యింట్లో.. ఆ బంగారు పంజరంలో తానునుభవిస్తున్న నీచ స్థితిని తలుచుకొని.... ఏ కాంతంలో కుమిలి కుమిలి యేడ్చేది కమల.

ఆ రాత్రి నిద్రదీసి అడిగేడు వెంకటేశం 'కట్నం తెస్తావో.... పుట్టింటికి శాశ్వతంగా పోతావో తేల్చి చెప్పమ'ని నోరు మెదవలేక పదేళ్ళనుంచి కాపురం చేస్తున్న భర్తముఖంలోకి కన్నీళ్ళతో చూసింది కమల.

ఇంత కీడాను గొడ్డాలి' తిరని సమస్యయికూర్చున్న అగ్నిగుండంలో పెంచుకొన్న ప్రేమా... మమతా.... అనుబంధమూ మసి మసి అయిపోవటంతో గతిలేక పుట్టింటికి బయల్దేరింది కమల. కాళ్ళ వేళ్ళాబడి కాపురం నిల్పమని తండ్రిని బతిమాలింది .తండ్రి మళ్ళీ అదే పాట.... 'నీ కడుపున ఒక్క కాయకాస్తే ఆ కట్నం డబ్బు ఇప్పటికిప్పుడిస్తా'నని.

రత్నం

సంవత్సరం గడచి పోయింది కమల పుట్టింటికి వచ్చి. భర్త తిరిగి తీసుకొని వెళ్ళే సూచన లేమీ కన్పించ లేదు. కలవారి బిడ్డగాబట్టి కమలకు తిండికేమీ లోటులేదు. నాలుగు మెతుకులు కొరకటం....కిటికీ గుండా శూన్యంలోకి చూస్తూ కూర్చోవటం... ఇదీ రోజువారీ పని, మనోవ్యాధితో చిక్కి సగమైపోయింది. సహజంగా భాగ్యవంతుల యిళ్ళలో పెరిగే కండలన్నీ కరిగిపోయినయ్.

అప్పుడే పద్మ పరిచయమయింది కమలకు. తను మేడకు ఎదురుగా ఉన్న యింట్లోనే అద్దెకు దిగేరు. ఓ రోజు 'వయొలిన్' విన్పిస్తుంటే పద్మ వాళ్ళ వంచలోకి తొంగి చూసింది కమల. ఎంతబాగా పాయించిందని! పద్మ అంటే ఏదో గౌరవ భావం ఏర్పడింది కమల మనసులో, ఆ మరునాటి నుండి యిద్దరూ ప్రియ సఖులయ్యారు. మూర్తి అటు ఆఫీసుకు పోగానే కమల యిటు పద్మ వాళ్ళ యింటికి వెళ్లేది కమల తలిదండ్రులు గూడా మూర్తి అంటే ఎంతో గౌరవంచూపించే వాళ్ళు. క్రమంగా అయిల్లు ఆ కుటుంబంలో భాగంగా మారిపోయింది.

* * *

ఆ రోజు యేమీ తోచలేదు.కమలకు. పద్మ కాన్పుకు పుట్టింటికివెళ్ళి వారం రోజులయింది. తలిదండ్రులు దగ్గరి బంధువుల యింట్లో పెండ్లికి తరలి వెళ్లేరు. రేడియో వినివిని విసుగుపుడుతున్నది.

ఒక్క గాలి విసురువచ్చింది.... తెరచి ఉన్న కిటికీలు టకటక కొట్టుకున్నయ్ నల్లనల్లటి మబ్బులు... ఉఱుములు.... వర్షధారల్లో ఒక్కసారి ఆకాశం బ్రద్దలయింది. వరండాలో నిల్చొని పైకి చూస్తూ కూర్చున్నది కమల జిగేల్ జిగేల్ మనే మెఱుపులు... ఉఱుముల్లో దేహం గగుర్పొడుస్తున్నది. ఎందుకో అప్రయత్నంగా ఆవర్షధారల్లోంచి పద్మ యింటివైపు మళ్ళింది కమల చూపు. ఒక్క పారి ఆమె గుండెలు దడదడలాడినయ్.

"ఎంత సేపటి నుండి చూస్తూన్నాడో మూర్తి నవవైపే కన్నార్పకుండా... తదేక దీక్షగా చూస్తూ నవ్వుతున్నాడు.

కమలకు అక్కడి నుండి కదలే బుద్ధిగాలేదు. హృదయంలో సంకుల సమరం ప్రారంభమయింది.రక్తంఉద్వేగ భరితమయింది.

భార్యను వాన్పుకు పుట్టింటికి పంపించి... వియోగ జీవితాన్ని గడుపుతున్న అతని ఏకాంతం ఆమెలో ఏకాంతాన్ను రేకెత్తించింది. తనవుగుండెఖాళీ అయింట్లో ఉన్నవాళ్లు పట్టించుకోవటమే మానేస్తున్నారు క్రమంగా.

ఏదో పాపం సం... కమలను కలవరించింది. ఆమెకాళ్ళు .. వన్నటి తట్టుమారిన ఆవాసంలోనే మూర్తి ఉంటే వైపు మరిలినయ్.

[illegible] సాగడం.... [illegible] యింటి తలుపు గడియవడడంతో [illegible] పాకే జరిగినయ్.

ఒకటే మెఱుపులు .. ఉఱుములు [illegible] గులు....!! భూమినీ, ఆకాశాన్నీ పకంపేస్తున్న ఆ జడివానధ్వనులు [illegible] క్రొత్త సృష్టిని కలిగించి పుడ [illegible] తల్లికి అందిస్తున్నట్లుంది. ఆకాశపు జల్లులు కమల శాంతులకు ఓదార్పునిచ్చినయ్ ఆమె జీవితం ఓటమిలవు తిరగడానికి కారణం అవర్షమే.

జిగేల్ జిగేల్ మని మెరిసింది ఓ పెద్ద మెఱుపు బడ బడ బడ....చెవులు బ్రద్దలయ్యే చప్పుళ్ళతో దగ్గరలోనే ఒ పిడుగు! ఆ అదరిపాటుతో కమల అమాంతంగా వచ్చి తనను ఆలుకుపోతుంటే మూర్తి మొదట విన్నెత్తి పోయినా... అతనిలోని పురుషత్వం మేల్కొని పొరవళ్ళంతో కప్పివేసింది. అంతే....ఎప్పుడో తెలిసింది వాళ్ళకి.... వాన తగ్గిపోయిందని.

కమల గబగబాలెచింది. ఏదో తప్పు చేసిన దానిలా ఉలుకూపలుకూలేకుండా యింటికి పోయింది. మళ్ళా ఒక్కసారి కూడా పలకలేదు మూర్తితో అతనివైపు కన్నెత్తి చూడలేదు. ఆమె వింత ప్రకృతికి విశ్రాంతి పడిన మూర్తి తెప్పరిల్లుకోడానికి రెండునెలలు నెలవు పెట్టేడు.

* * *

ఉన్నట్టుండి ఊరంతా ఉలిక్కిపడింది. కుదటపడి సాక్షిప్రాయంగా కళ్ళల్లోకి చూసుకొన్నది. లోకం మూర్తి కూడా వాళ్ళ వ్యాఖ్యానాల్లోకిఎక్కువపోలేదు.

అయినా కమల లక్షాధికారి బిడ్డ! వాళ్ళ వాన్న పంచాయతి బోర్డు ప్రెసిడె

భావసమైక్యతా సాధన మార్గం

(8వ పేజీ తరువాయి)

చారు. భారతీయ మహమ్మదీయులు ఒక సమావేశము నేర్పాటుచేసికొని వారి యిబ్బందులను, సంఘంలో వారికి ఇవ్వబడుచున్న స్థానాన్ని గూర్చి పునర్విమర్శించుకొన్నారు. తమకు దేశంలో సరైన స్థానమివ్వబడటం లేదని తీర్మానాలు గావించి ప్రభుత్వానికి పంపుకొన్నారు. ఇదేసమయంలో వీరి చర్యలను కనిపెడుతూ వస్తున్న హిందూ మతస్థులు మరొక సమావేశమునకు తగిన ఏర్పాట్లు చేయనారంభించారు. మరొకవైపున మద్రాసు రాష్ట్రంలో డి. యం. కె. వారు 'ద్రావిడస్థాన్'కై తమ పుర్యమమును తీవ్రతరం చేశారు. ఇవన్నీ గమనించిన జాతీయనాయకులు భావ సమైక్యతా వాదులు కలవరపడ్డారు. చరిత్ర చర్వితచరణం కారాదని నిర్ణయించుకొన్నారు. భావసమైక్యతను శాశ్వతంగా నెలకొల్పుటకై తగిన మార్గాలను కనుగొనేందుకు అనేక విధములైన కమిటీలను, సబ్ కమిటీలను నియమించారు. సరిగ్గా యిదే సమయంలో చైనావారు మిత్రద్రోహముచేసి మనల్ని వెన్నుపోటు పొడిచారు. దేశం జాగరూకమైంది. ఒక్కమనిషిగా లేచి నిలుచుంది. భావసమైక్యత తనంతటతానే వచ్చేసింది. కాని ఈ భావసమైక్యత శాశ్వతమైనది మాత్రం కాజాలదు. చైనా దురాక్రమణ పుర్భుతం తగ్గిందో లేదో అనైక్యతా చిహ్నాలు మళ్లీ కావస్తున్నవి. చైనావారు సరిహద్దులో తమ సైనిక సన్నాహాలను కొనసాగిస్తున్నప్పటికీ జాతీయ సమైక్యతా భంగకర శక్తులు తలలెత్తుతున్నవి అత్యవసర పరిస్థితిలో అనుచిత లాభాలు గడించమని ప్రజల తీసికొన్న వ్యాపారస్థులు చీకటి బజారు ప్రారంభించారు. తమ శక్తులు తమ తమ నిజస్వరూపాన్ని బయట పెడుతున్నవి. స్వార్థపరులైన రాజకీయ నాయకులు విజాయకులుగ తయారవుతున్నారు. పంచాయతీ రాజ్యంలో పదవీ దాహం దినదినాభివృద్ధి చెందుతున్నది. ఆశ్రిత పక్షపాతం, ముఖ ప్రీతి, బంధు ప్రీతి శరవేగంతో అన్ని రంగాలను కలుషితం చేసి వేస్తున్నవి. రాజకీయాలు ప్రతి రంగంలోనూ తోక్యం పెట్టుకొంటున్నవి. వీటన్నిటినీ అధిగమించి, జాతీయ మరియు భావ సమైక్యతను పటిష్టం చేయడమెట్లు? ఇందుకు మనం కొన్ని ముఖ్య విషయాలను యిక్కడ చర్చిద్దాం.

(అ) అల్ప సంఖ్యాకులకు, వెనుకబడిన తరగతుల వారికి న్యాయమైన [illegible] తగిన [illegible] చేయడం దేశంలో భావ-సమైక్యతా సాధనకొక మార్గము కాగలదు. తీవ్రంగా కృషిచేస్తే వెనుకబడినతనము 1-2 దశాబ్దాలలో నిర్మూలింప బడవచ్చు. కాని అల్పసంఖ్యాకుల సమస్య అట్టిది కాదు: వీరో ఒకానొక అనూహ్యమైన, గారడీ లాటిది జరిగితేనే తప్ప అంత సులభంగా పరిష్కారమయ్యేది కాదు. ఇక రెండవ మార్గము (ప్రజలలో సామందరం ఒక్కటేనన్న భావం కల్గడం తర-తమ నిమ్నోన్నత భావం రూపుమాయడం. ఈ విధమైన భావం ప్రజలలో కలగాలంటే వారి మానసిక ప్రమాణాన్ని అ స్థాయికి తీసికొని వెళ్ళాలి. ఇది అంత సులభ సాధ్యము గాదు. కాని దీనికి మరొక మార్గాంతరము గూడ లేదు. ప్రజలను సుశిక్షితులుగాను, జ్ఞానవంతులుగాను చేసినప్పుడు యిదొక పెద్ద సమస్యగా తయారవదు. దేశంలో యీ నాడు జరగవలసినది ముఖ్యమైన పనుల్లో యిదొకటి.

ఈ సమస్యను సంయుక్త మద్రాసు రాష్ట్రం, అస్సాం రాష్ట్రాలనుపేర్కొని చర్చించవచ్చు. సంయుక్త మద్రాసు రాష్ట్రంలో (అక్టోబరు 1956కు పూర్వం) తమిళులు అధిక సంఖ్యాకులు; ఆంధ్రులు అల్పసంఖ్యాకులు. దానికి తగ్గట్లు ఆంధ్రులలో చదువుకున్నవారు తక్కువ. ఆంధ్రులు యీ నిహజమైన బలహీనతనుబట్టగా తిసికొని తమిళులు అనుచిత లాభాన్ని పొందారని ఆంధ్రులు అనుకున్నారు. ఆంధ్ర ప్రాంతంలో గూడ యే పెద్ద వుద్యోగంలో చూసినా తమిళులే వుండేవారు. ఇంతేగాక తమిళనాడులో గ్రామాలు, పట్టణాలు, రోడ్లు అభివృద్ధి చెందినట్లుగా ఆంధ్ర ప్రాంతములో జరగడం లేదని అనుకొనేవారు. ఆంధ్రులు తమకు అన్యాయము జరుగుచున్నదని ఆందోళన ప్రారంభించారు. కాని ప్రత్యేకాంధ్ర రాష్ట్రము కావాలని కోరడం తప్ప మరేమీ చేయజాలక పోయారు.

భాషా రాష్ట్రం కావాలనడంనిర్ధారానికి సంబంధించిన విషయం. నిర్ధారాలు చేరైవంత మాత్రాన మానవుల మధ్య ద్వేషం వుండదు గదా! తమిళులంటే ఆంధ్రులకు ద్వేషముపుండగూడదు గదా! కాని అలా జరిగినదా? లేదు; ముమ్మాటికీ అలా జరుగలేదు. ఆంధ్రులకు తమిళులంటే మరెవ్వరిపట్ల మాలేనంతటి ద్వేషము కల్గింది. దానికి కారణం పైననే పుదహరించాం ఆంధ్రులలో తమకు అన్యాయం జరిగిందన్న భావం కానియకుండ అల్పసంఖ్యాకులైన వారికి తగు విధంగా న్యాయం చేకూర్చిన ఆంధ్రులు ప్రత్యేకాంధ్ర రాష్ట్రాంశను విడనాడకపోయినా తమిళులంటే ద్వేషించి వుండేవారు కారు. ఈనాటికి ఆంధ్ర-మద్రాసు రాష్ట్రాల మహోన్నతాదర్శాలను సైన్సు, సాంకేతిక విద్యార్థుల పాఠ్య క్రమంలో గూడ పొందు పరచి దానిని అనివార్య అధ్యయన విషయంగా చేయాలి. మత సామరస్యం కోసం జీవితమంతా నానా బాధలకు గురియైన మహాత్ముల బోధనల్ని గూడ పాఠ్యాంశంగా చేయాలి. అలా చేసినాడు భావసమైక్యతను శాశ్వతంగా నెలకొల్పే ఒక చక్కని సాధనాన్ని సద్వినియోగ పరచు కున్నట్లు కాగలదు.

(ఇ) భక్త తులసీదాసు ఒకానొక చోట అన్నారు:- "ఆహార పానీయాలను సేవించేందుకున్నది నోరు ఒక్కటే. అయినా యెంతో వివేకంతో అది అన్ని అంగాలను పోషిస్తుంది. గ్రామపెద్దకూడ యిట్లే వుండాలి" (ముఖయా ముఖ్ సో చాహియే, ఖాన్-పాన్ కో ఏక్; పాలే పోసై సకల్ అంగ్, తులసీ సహిత-వివేక్.)

తులసీదాసు యీ పద్యాన్ని గ్రామ పెద్ద నుద్దేశించి చెప్పినా మనం దీనిని కేంద్ర ప్రభుత్వానికి అన్వయించి చెప్పుకోవచ్చు. నోరు సమస్త అంగాలకు కావలసిన విధంగా, పక్షపాతం లేకుండ ఆహారాన్ని అందించినట్లే కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాల విషయంలో మెలగాలి. భావ సమైక్యతను సాధించడానికి గూడ ఒక మార్గమే. ఎందుకంటే రాష్ట్రాలన్నీ కేంద్ర ప్రభుత్వం యొక్క సముచిత ధరణ పొందినప్పుడు రాష్ట్రాల మధ్య సామంజస్యం ప్రక్రమంగా వుండ గలదు. కేంద్ర ప్రభుత్వం నిష్పాక్షికంగా వున్నప్పుడు ఒక రాష్ట్రం మరొక రాష్ట్రాన్ని (ఎక్కువగా పరిశ్రమలు మొదలైనవి పొందిన రాష్ట్రమును) చూచి అసూయ పడదు. పరిశ్రమలు మొదలైన వాటి దృష్టితో చూస్తే ఆంధ్ర, కేరళ రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం శీత కన్ను స్పష్టంగా కన్పిస్తున్నది. ఆదైక్యతకు అగ్ర తాంబూలమందుకొన్న, భిన్నత్వానికి ఆలవాలమైన, బహు నాయకత్వానికి కాణాచియైన ఆంధ్ర ప్రదేశ్ విషయం వివరంగా చెప్ప నవసరం లేదు. పారిశ్రామికంగా వెనుకబడిన యీ రాష్ట్రాన్ని కేంద్ర ప్రభుత్వం యెల్లప్పుడు పుపేక్షిస్తూనే వచ్చింది. ఆంధ్రుల నిరంతర విన్నపముల వల్లనూ, సాంకేతిక ప్రవీణుల పుణ్యమాయిన భారీ విద్యుత్ పరిశ్రమల ఫ్యాక్టరీ మంజూరైతే మద్రాసు రాష్ట్రం. అడ్డుపడి సగ భాగాన్ని తీసికొని వెళ్లింది. తిరుచునాపల్లి లో సాంకేతిక పాఠశాల ప్రారంభోత్సవ సమయంలో ఆనాడు మన రాష్ట్రానికి ముఖ్యమంత్రిగావున్న సంజీవ రెడ్డి గారే స్వయంగా "కేంద్ర ప్రభుత్వము పరిశ్రమల పంపిణీలో రాష్ట్రాలమధ్య వున్న వ్యత్యాసాలను తగ్గించవలసిన కాలం భావ సమైక్యత నెలకొనడం కష్టము" అన్నారు. ఒకానొక రాష్ట్రానికి కేంద్రప్రభుత్వంపైన తీవ్రతీసుకొనిరగల బలం, వచ్చిపెప్పగల శక్తియుక్తులు లేనంత మాత్రాన-తన సహజ దౌర్బల్యాన్ని ఆధారంగా తీసుకొని కేంద్ర ప్రభుత్వం యితర రాష్ట్రాల పక్షపాతి లొంగిపోవడం భావసమైక్యతకెట్లుఉపకరించగలదు? కేరళ రాష్ట్రం విషయంలో గూడ కేంద్రప్రభుత్వం ఏమీపట్టనట్లుగా ప్రవర్తిస్తోంది. పారిశ్రామిక రంగంలో కేరళ ఆంధ్రప్రదేశ్ కంటె గూడ వెనుకబడివుంది. విశాఖపట్నం, కొత్తగూడెంలలో మంజూరైన ఎరువుల ఫ్యాక్టరీలు హైదరాబాదు వద్ద ఫార్మస్యూటికల్ ఫ్యాక్టరీ మొదలైనవాటి వలన ఆంధ్రప్రదేశ్‌లో యిప్పుడిప్పుడే పరిశ్రమలు స్థాపించ బడుతున్నవని అనుకోవాల్సి వస్తున్నది.

(ఈ) భావ సమైక్యతను కాపాడటానికి పవిత్రమైన, నిస్వార్థిపూరితమైన నాయకత్వ మెంతైనా అవసరం. నాయకత్వమంటే ఏ ఒకరిద్దరో నాయకులు గాక ప్రతి రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ నీతినిజాయితీగల మార్గదర్శకులు కావాలి. నిన్న మొన్నటి వరకు మనకు లభించిన నాయకత్వము (కేంద్రంలో) నిజంగా మన అదృష్టం వల్ల నే లభించింది. అది ఆదర్శవంతమైనది; నిస్వార్థ సేవాభిలాషగలది. కాని ప్రజలు, ప్రజలే తాము గా భావించే ఆ మహోన్నత నాయకత్వము 17 సంవత్సరాలు మనలను నడిపింది. కీ. శే. జవాహర్ లాల్ నెహ్రూ నాయకత్వము పొంది ప్రతి భారతీయుడు గర్వించాడంటే అతిశయోక్తి కాదేమో! ఆయన తర్వాత ప్రధానమంత్రియైన (శ్రీ) లాల్ బహదూర్ కు ప్రజలలో అంత పలుకుబడి లేకున్నా నీతి, నిజాయితి, నిరాడంబరత, సేవాపరాయణత, నిస్వార్థత మొదలైన గుణగణాలతో విలసిల్లుచున్న నాయకుడే. అయితే యే కొద్దిమందో కలసి దేశాన్నంతటినీ తాము కోరే ప్రగతి పథాన నడిపించలేదు. ఇందుకు వారి అనుచరుల సహాయ-సహకారాలు, ప్రజాసహకారము యెంతైనా అవసరము. గొప్ప నాయకుల పేరు చెప్పుకొని బ్రతికే అనేక నాయకులు రాష్ట్రాలలో చాలా సంఖ్యలో వున్నారు: వారు నిస్వార్థంగా ప్రజలకు సేవచేయక తమ-తమ స్వార్థాలను పూరించుకోవడంలో నిమగ్నులై వున్నారు.

నెహ్రూగారి నిర్యాణానికిముందు పార్లమెంటు పుభుత్వపక్షాలలోను దేశంలో చెప్పుపెరిగిపోతున్న అవినీతి, ఆశ్రిత పక్షపాతాలను గూర్చిన చర్చలు దేశసమైక్యతను వూపి వదలినది. దాసు కమిషన్ పంజాబు మాజీ ముఖ్యమంత్రి గుట్టును బట్టబయలు చేసింది. ఇంతేగాక దేశంలోని అనేకమంది మంత్రులు, ముఖ్యమంత్రులు సినిమాహాళ్లు కొన్నారని, పెద్దపెద్ద హోటళ్ళలో భాగస్వాములనీ, కూతుళ్లు అల్లుళ్లు, కొడుకుల పేర, యింకా దూర బంధువుల పేర బ్యాంకుల్లో పెద్ద పెద్ద మొత్తాలను వేసినారని కాంగ్రెసు అధ్యక్షుడుగా వున్నప్పుడు శ్రీ సంజీవయ్యగారే స్వయంగా మధ్య ప్రదేశ్‌లో ఒకానొక చోట్ల మాట్లాడుతూ అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ భజనానుండి పొమ్ము పొంచారని ముఖ్యమంత్రిగారే కొన్నిట్లో ఒప్పుకొన్నారు. వీటన్నిటికీ శాస్త్రీకంగా జవాబు చెప్పవచ్చు. కాని ప్రజల హృదయాలను సంతృప్తి పరచలేరు. తర్కం వేరు: హృదయ సంతృప్తి వేరు. నాయకత్వం యిన్ని విధాల స్వార్థ సాధనలో మునిగి వున్నప్పుడు ప్రజలు కళ్లు మూసుకొని యెలా వుండ గలరు! భావ సమైక్యత. నితి, నిజాయితీ అనే ధర్మ పన్నాగాలను వల్లె వేస్తుంటే హాస్యాస్పదంగా కన్పడదా?

మాజీ ఆర్థిక మంత్రి శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ శ్రీ నెహ్రూను యీ లంచగొండితనం, అవినీతిని గూర్చి సవాలు చేసిన పుదంతాన్ని ఒక్కసారి స్మరించుకొంటే కొందరు మంత్రులు యెంత స్వార్థపరదానికిపాల్పడ్డారో వూహించుకొనవచ్చు ఈ విషయంలో శ్రీ నెహ్రూయేమీ చేయలేక శ్రీ ప్రదేశ్‌ముఖ్ గారి సవాలు స్వీకరించలేక సమస్యను దాటవేశారని మరివేరుగ చెప్ప నవసరం లేదు. మనం నేడు కూడ నిత్యం పేపర్లు చదువుతూనే వున్నాం. ఒరిస్సా మంత్రుల్లో కొందరు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ పట్నాయక్ కూడ అవినీతిపాల్పడ్డారనీ వారిపై దాస్ కమిషన్‌లాటి దానినొకదానిని నియమించాలనీ, యిట్లే మైసూరు మంత్రులపైగూడ కొన్ని ఆరోపణలు చేయబడినట్లు వార్తా పత్రికలలో చదువుతూనే వున్నాం. అసలు యిన్నెందుకు? దేశస్వాతంత్ర్యానంతరం అవినీతి ఆశ్రయమిచ్చి మంత్రులు, ఎం ఎల్ ఏలు విచారణ జరుపుకోవాలంటే ఒక కమిషన్‌ను వేసి నిష్పాక్షికమైన విచారణచేయిస్తే నిజాలు బయటపడగలవు. ఒకానొక రాజకీయ నాయకునికి లేక ఆయనబంధువర్గానికి 1947 నాటికి యెంతఆస్తి వుందో, యీనాడు యెంతవుందో, అది పెరిగితే యెట్లా పెరిగిందో, అదే ఆల్గల (1948నాటికి) ఒకానొక రైతు 1947 నుండి యిప్పటివరకు యెంతపం పాదించగల్గాడో- యిట్లా యిదరినీ సరిపోల్చి చూస్తే దేశంలో యెన్నో సంగతులు బయటపడగలవు. ప్రతాప్ సింగు కైరాసులు వందలసంఖ్యలో కన్పించగలరు.

ఇంతకూ చెప్పవలసినదేమంటే ప్రజలు నాయకత్వాన్ని బాగా పరిశీలించి చూస్తారు. నాయకులుచేస్తున్న పనులు వెంటనే బట్టబయలు చేయులేకపోయినా సమయం వచ్చినప్పుడు నితితంగా విమర్శించి గుణపాఠం నేయకారు. అయితే ఆనాటికి యింట్లోకూర్చొని తినజాని కేమీ తక్కువ లేకుండా సంపాదివచుకొంటూనుకొంటే ఒకటిమాత్రం అవశ్యం జరుగుతుంది. కాను ఇంకా యెక్కువగ సంపాదించుకొనే అవకాశాన్ని పోగొట్టుకొన్నవాడౌతాడు. మరొకటి తనువున్న సంస్థను లేకపార్టీని అపఖ్యాతి పాలుచేస్తాడు. తమ నాయకులు అవినీతికి పాల్పడినప్పుడు ప్రజలందరూ మడికట్టుకొని కూర్చొనలేరు. ఇది ప్రజా ప్రభుత్వంకాలమైనప్పటికీ "యథా రాజా తథాప్రజ" అనే అర్యోక్తి ఇప్పుడు కూడా వర్తిస్తుంది ప్రభుత్వానికి; యింతేగాక యీసూక్తి నాయకత్వం వుండేంత వరకేగూడ అన్వయింపబడుతుంది. ఒక వ్యక్తి లేక నాయకుడు పువదేశాలనిస్తున్నాడంటే ముందు స్వయంగా దానివి ఆచరించాలి. అలాగాక కేవలం పువదే మివ్వడమే జరిగితే అది "పుల్లి గడ్డలుతిన వద్దని హారికథలో చెప్పినుగాని మన యింట్లో తినగూడదని అన్నాడా" అని తన భార్యతో చెప్పిన పురాణం శాస్త్రిగారి పువదేశం వలెనే ఆత్మవంచన కాగలదు: అప్రభావాత్మకం కాగలదు. కనిసం యీ దిగజారిపోతున్న కాలంలో నైనా బాపూజీ ఆదర్శాన్ని (ముందు తాను ఆచరించడం), తర్వాత పువదేశించడం) స్మరించుకోవడం వాంఛనీయం కాబట్టి ప్రజల్లో భావసమైక్యతను శాశ్వతంగా నెలకొల్పుడానికి నాయకత్వం ఆదర్శవంతంగా వుండటం యెంతైనా అవసరం, ఆదర్శనీయమంటే మాటలలోగాక, చేతలలోనూ, పువన్యాసాలలో గాక, ప్రజలమధ్యతిరిగి వారి కష్ట సుఖాలను అర్థంచేసుకునే క్రియాత్మక విధానంద్వారా అది నాయకత్వంలో లేక. ప్రజా ప్రతినిధులందు లేక కేవలం ప్రజలనుండే ఆదర్శవంతమైన ప్రవర్తనను ఆశించడం అర్థరహితం: అసంగతమూను. నాయకత్వం ఆదర్శవంతంగా వున్నప్పుడుప్రజలనుండి యేమైనా ఆశించవచ్చు.

(ఉ) విభిన్న రాష్ట్రప్రజలలో పరస్పర స్నేహభావాన్ని, సుహృద్భావాన్ని రేకెత్తించిగూడ భావసమైక్యతను సాధించవచ్చు. ఇందుకుప్రతిరాష్ట్ర ప్రభుత్వం పూనుకోవాలి. ఒకప్రత్యేక శాఖను మంత్రివర్గంలో సృష్టించి దాని పర్యవేక్షణలో యీ కార్యక్రమాలను చేపట్టాలి. ఇందుకై సాంస్కృతి సంఘాలను, సుహృద్భావ సంఘాలను స్థాపించాలి. సాంస్కృతిక సంఘంలో కళాకారులను నియమించి విభిన్న భాషలలో తన రాష్ట్రప్రజల జీవితానికి ఆచార వ్యవహారాలకు, అలవాట్లకు, సంబంధించిన విషయాలను ప్రదర్శన రూపంలో తయారునియించి యితర రాష్ట్రాలకు పంపడం సముచితంగా వుంటుంది. ఈ నాడు విదేశాలనుండి సద్భావ సంఘాలువస్తున్న విధంగానే మనదేశంలోని ప్రతిరాష్ట్రంలో వేరు వేరు బృందాలు నెలకొల్పబడాలి. సంవత్సరానికి అతిమం రెండుసార్లయినా ఒక్కొక్క సంఘం ఒక్కొక రాష్ట్రంలో పర్యటనలుచేస్తూ పరుగు మహోద్యావాన్ని ప్రదర్శించటమేగాక యితర రాష్ట్రీయులకు తమతమ భావ సరళిని, భావనా పోకడలను, సాంస్కృతిక సంపత్తిలోని ప్రత్యేక పోకడలను వివరించాలి. అలా చేసినాడు దేశంలో భావ సమైక్యతను శాశ్వతంగా నెలకొలుపడగలదు.

రెండు ప్రపంచ యుద్ధాలు:

భారత సైనికుల వీరగాథలు

ఆగస్టు, సెప్టెంబరు నెలలు ప్రపంచయుద్ధాల భయంకర దృశ్యాలను జ్ఞప్తికి తెస్తూ వుంటాయి. మొదటి ప్రపంచ యుద్ధం ఆగస్టు నెలలోనూ, రెండవ ప్రపంచ యుద్ధం సెప్టెంబర్ నెలలోనూ సంభవించాయి. భారత సైనికులు ఆ రెండు యుద్ధాలలోనూ మూడు ఖండాలలో పోరాడి, ధైర్య సాహసాల ప్రదర్శనలో కొత్త చరిత్రను సృష్టించారు. అనాటి స్మృతులు కొన్ని యీ క్రింద పొందుపరచబడ్డాయి.

మొదటి ప్రపంచయుద్ధం 1914 ఆగస్టులోనూ, రెండవ ప్రపంచయుద్ధం 25 వత్సరాల తర్వాత 1939 సెప్టెంబరులోనూ ప్రారంభమైనాయి. ఈ సంవత్సరం ఆగస్టులో తొలిప్రపంచ యుద్ధం 50 వార్షికోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సంవత్సరం సెప్టెంబరులో ద్వితీయ ప్రపంచ సంగ్రామం 25 వార్షికోత్సవాన్ని జరుపుకొంటారు.

ఆ రెండు యుద్ధాలలోనూ భారత సైనికులు ధైర్య, శౌర్యాల ప్రదర్శనతో మంచిపేరు ప్రతిష్ఠలు ఆర్జించారు. ఫ్రాన్సులోని ఫ్లాండర్సువద్ద బురదతో కూడిన కందకాలలోనేమి, మెసపటేమియాలోని ఎడారులలోనేమి, క్షీద్వితీయ ప్రపంచయుద్ధకాలంలో ఆఫ్రికా ఎడారులలోనూ, బర్మా, మలయాలోని దట్టమైన అరణ్యాలలోనూ భారత సైనికులు కడు ధైర్య సాహసాలతో పోరాడి భారత సైన్యానికి శాశ్వతమైన కీర్తి ప్రతిష్ఠల నార్జించారు.

రెండవ ప్రపంచయుద్ధంలో భారత సైనికోద్యోగులకు 81 విక్టోరియా పతకాలు బహూకరించబడ్డాయి. మొదటి ప్రపంచ యుద్ధ సమయంలో 19 విక్టోరియా పతకాలు లభించాయి.

తొలి ప్రపంచయుద్ధం ప్రారంభమైనప్పుడు, జర్మను సైనికులు ప్రారంభించిన కొత్తయుద్ధ ప్రక్రియలను భారత సైనికులు ఏ విధంగా తట్టుకోగలరని మిత్ర మండలివారు సందేహపడడం ప్రారంభించారు. ఫ్లాండర్సు, తదితరచోట్ల జర్మను సైనికులు బయోనెట్లు, మరఫిరంగులు పోరుగా ఉపయోగించారు.

సుమారు 90,000 మంది భారత సైనికులు ఫ్రాన్సులో పదాతి దళంలోనూ, జెర్మియంలోని అశ్విక దళంలోనూ పనిచేశారు. వారిలో 6,557 మంది పశ్చిమ రంగంలో అసువులు బాశారు. కడుధైర్యసాహసాల ప్రదర్శనలో వారిదే పైచేయి.

నీవ్ చాపెల్లె, సోం, సైప్రస్‌ల పేర్లు చరిత్రలో చిరస్థాయిగా నిల్చిపోయాయి. ముందుకు చొచ్చుకొని వెళ్ళడంలోనూ, ధైర్య సాహసాలలోనూ భారత సైనికులు అద్భుతంగా ప్రదర్శించిన యుద్ధస్థలాల పేర్లు అవి. శిఖ్ఖు సైనికులు "విజయం మనదే" అని నినాదాలు చేసుకొంటూ ఆయుధ పాణులై నీవ్ చాపెల్లే గ్రామాన్ని ముట్టడించారు. అక్కడ జరిగిన బాహాబాహి యుద్ధాన్ని కళ్లారా చూచిన ఒక బ్రిటిషు సైనికోద్యోగి "నేను ఒక ఇంటిపైకిఎక్కివీధిలోకితొంగిచూచాను. ఈ సైనికులు పోరాడుతున్న తీరు నేత్రపర్వంగా వుంది," అన్నారు. భారత సైనికులను జయించడం అంత తేలికకాదనీ జర్మనులు గుర్తించారు. తర్వాత దొరికిన ఒక జర్మను పత్రంలో భారత సైనికులను దయదల్పరాదని వుంది. భారత సైనికులకు ఎటూ వెళ్ళడానికి వీలులేని పరిస్థితి కల్గినప్పుడు ఒకతాడు కొనను గాలిలోకి విసిరి ఒకరి తర్వాత ఒకరు ఎక్కి అంతర్ధానమైనారని ఒక జర్మను పత్రిక వ్రాసింది. జర్మనుల ఆయుధాలు భారత సైనికులకిచ్చి, తమ ఆయుధాలను వారు తీసుకుంటే విజయం ఒక వారంలో తథ్యమని ఒక భారత సైనికుడు అన్నాడు.

జర్మన్ రంగానికి ప్రక్కగానే ఒక కందకంవుంది. కాని ఆ కందకంలో తమ సైనికులే వున్నారో లేదా శత్రు సైనికులే వున్నారో ఎవరికీ తెలియదు. గోర్ఖా దళానికి చెందిన హవల్దార్ భక్త సింగు తాను చూచి వస్తానని బయలు దేరారు. కొంతమందిని వెంటవేసుకుని, ఒకవైపున జర్మన్ సైనికులు మరతుపాకులు కాలుస్తూవుంటే, ఆత్మరక్షణ చేసుకుంటూ, ప్రాకుతూ ఆయన కందకాన్ని సర్వేచేసి వచ్చారు. మిత్ర దళాలవారే ఆ కందకంలో వున్నట్లు తెలుసుకుని వచ్చారు.

భారత సైనిక దళంలో డోగ్రా, గర్హ్వాలీ, గోర్ఖా, జాట్, సిఖ్ దళాలు తమ వీరోచిత కృత్యాల ద్వారా ఎనలేని ప్రతిష్ఠ సార్జించుకున్నాయి. వారి వీరగాథలు యుద్ధ చరిత్రలో స్వర్ణాక్షరాలతో లిఖించబడ్డాయి. భారత సైనిక దళం ఉన్నత సంప్రదాయాలను వారు సర్వదా నిలబెడుతూ వచ్చారు.

యుద్ధరంగంలో అపూర్వమైన ధైర్య సాహసాలు ప్రదర్శించినందుకు భారత సైనికులు అనేక పతకాలూ, బహుమతులూ అందుకున్నారు భారత సైనికుల శూరత్వంశత్రుసేనలకు సింహస్వప్నమే.

అద్వితీయ ధైర్యసాహసాల ప్రదర్శనకు బహూకరించబడేవిక్టోరియా, క్రాస్ పతకాన్ని భారత సైనికులు అనేక మంది సాధించారు. ఫ్లెట్టుబర్గ్‌కు సమీపాన యుద్ధరంగంలో 1914 నవంబరు 28వ తేదీన తాను గాయపడి, రక్తం ధారగా ప్రవహిస్తూ వున్నా లెక్కచేయక పోరాటం సాగించిన నాయక్ దర్వాన్ సింగు సేగీకి యీ పతకం లభించింది. ఈయన గర్హ్వాల్ దళం సభ్యుడు.

రైఫిల్ దళం సభ్యుడు, గోబర్ సింగుసేగీ, కుల్బీర్ తాపాలు కూడా యీ పతకాన్ని గెల్చుకున్నారు.

ద్వితీయ ప్రపంచ సంగ్రామం

రెండో ప్రపంచయుద్ధం ప్రారంభం కాగానే, భారత సైనికదళాన్నివిస్తృతపరిచి, ఆధునికపరిచేందుకు చర్యలు తీసుకున్నారు. కొత్తశాఖలూ, దళాలూ ఏర్పాటు చేశారు. అంతవరకు కొన్ని వర్గాలవారినే సైనికదళంలో చేర్చుకునేవారు కాని, ఆ విస్తరణ కార్యక్రమం సందర్భంగా అన్ని వర్గాల వారినీ సైన్యంలో చేర్చుకోవడం ప్రారంభించారు ఒకానొక దళలో వెలకు 50 పేల మంది చొప్పున సైనిక దళంలోకి యువకులను చేర్చుకున్నారంటే, ఆ విస్తరణ ఎంత బృహత్కార్యక్రమమో తెలియగలదు.

భారత సైనికులను మధ్యప్రాచ్య దేశాలకూ, ఆఫ్రికాకు పంపారు. తొలి జట్టు భారత సైనికులు 1939 లో ఆఫ్రికాకు వచ్చారు. అక్కడ ఎడారి ప్రాంతాలలో విపరీతమైన ఎండలకు తట్టుకుంటూ భారత సైనికులు తమ విధులను అతి సమర్థంగా నిర్వర్తించి కీర్తి ప్రతిష్ఠలార్జించారు. ఆఫ్రికాలో యుద్ధ రంగాలలో అసాధారణ పరాక్రమ ప్రదర్శనకు సుబేదార్ రిచ్‌పాల్

(మిగతా 8వ పేజీలో)

సోవియట్ రష్యాలో పెళ్లిళ్లూ-ఆచారాలు

ఆ రోజు శనివారం. ఒకపూటేపని. వాలెంటిన్ ఇద్దరూవచ్చి హోటలు మధ్యన నిలబడి పెళ్ళిళ్ళ రిజిస్ట్రారు ఇచ్చిన ఉపన్యాసాన్ని వినారు. ఆ తరువాత సాక్షుల సమక్షంలో వారిద్దరిని పిల్చి, వివాహం చేసుకోవాలనే నిర్ణయం బాగా ఆలోచించుకునే చేసుకున్నారా? అని ప్రశ్నించాడు రిజిస్ట్రారు, వారు అవునని సమాధానం చెప్పారు.

సమాధానం అయిన తరువాత ఒక ప్రత్యేక వివాహ రిజిస్టరులో వధూవరులిరువురూ సంతకాలు చేశారు. ఉంగరాలు మార్చుకున్నారు. శుభాకాంక్షలు అందజేసిన వారందరికీ కృతజ్ఞతను తెలిపారు. చివరకు ఒక ముచ్చటైన పెళ్ళి సర్టిఫికేటు వారికి ఇవ్వబడింది.

ఇకనుంచి వారు భార్యాభర్తలు, వారిపై ముద్రల అభినందన వరంపరలు వర్షింపబడ్డాయి.

వారిద్దరూ ఆనందభాష్పాలు నిండాయి, ఇతరుల ఆనందం నన్నింతకదిలించగలదని నేను ఎప్పుడూ అనుకోలేదు.

ఆ నూతన దంపతులు వెంటనే ఆ భవనంనుంచి వెళ్ళిపోలేదు. బంధువులతోను, మిత్రులతోను కలిసి ఫోటులు తీయించుకున్నారు. ఫోటోల అనంతరం విందుజరిగింది.

మిగతా వివాహ మహోత్సవం జరిగేటివద్దగాని, ఒక హోటలులో గాని జరుగుతుంది. ఆ భవనం మరో బంట చేసుకునే వివాహానికి సిద్ధంచేయబడింది. పెళ్ళిళ్ళకు గిరాకీ ఎక్కువ అవడంవల్ల ముస్సిలీ అధికారులు ఇలాంటి మరో వివాహ మందిరాలన్ని నిర్మించనేసి వచ్చిందని విన్నాను.

అతిథులలో ఒకరు, జోయాను, వాలెంటిన్‌ను త్వరలోనే ఆ మందిరానికి తిరిగి రావాలిసుమా! అని అన్నప్పుడు నేను కొంచెం విత్తరపోయాను. కాని ఆ మాటకు అర్థం ఏమిటో నాకు మర్నాడు తెలిసింది.

మర్నాడు ఉదయం నేను మరొక భవనానికి మరో శుభకార్యం కోసం వెళ్ళాను. కొంతకాలం క్రితం లెనిన్ గ్రాడ్‌లోని స్విట్లానాయంత్రాగారంలో పనిచేసే మహిళలు చేసిన సూచన ననుసరించి ఆ శుభకార్యం జరుగుతోంది.

లూడ్ మిల్లా నికోలాయ్ పెజిపోవ్ అనే యువ దంపతులు తమ తొలిప్రేమ ఫలమైన పుత్రుని జననోత్సవాన్ని జరుపుకున్నారు బంధు మిత్రులలో కలసి. ఈ కొత్త ఆచారాన్ని గురించి ఆ కొత్తగా పుట్టిన పసివాడికేం తెలుసు? వాడు ఏడవడం ప్రారంభించాడు. వెంటనే ఒక డాక్టరు వచ్చి ఆ మాతా శిశువుల నిద్దరిని చేరగదిలోకి తీసుకుపోయి పిల్లల పెంపకాన్నిగురించి ఒకచిన్న ఉపన్యాసం యిచ్చాడు. దానికి లూడ్ మిల్లాఆయన్ని అభినందించింది.

పిల్లవాడు ఏడుపు మానేసి అంతా కుదుటబడిన తరువాత వాద్య సంగీతం ఆరంభమైంది. తలుపులన్నీ తెరుచబడ్డాయి.

చాలామంది నూతన దంపతులుతమ పసిపాపలతో హాలులోకి వచ్చారు. వారి నందరినీ అభినందిస్తూ ఆ భవన డైరెక్టరు అధికార పూర్వక ప్రసంగంచేసిన తర్వాత స్థానిక సోవియట్ ప్రతినిధి ఒకరు ప్రతి ఇంటికూ ఒక జనన సర్టిఫికేటు, ఒక పతకం బహూకరించాడు.

ఆ పతకం ఏమిటి? ఎందుకు? అని అడగవచ్చు ఈ ప్రపంచంలోఒకకొత్త మానవుడు అవతరించిన సందర్భంలో గౌరవ సూచకంగా ఇవ్వబడే పతకం అది! ఆ పతకాలు చాలా అందంగా వుంటాయి. మగపిల్లవాడికైతే నీలి రంగులోనూ, ఆడపిల్లకైతే గులాబి రంగులోనూ వుంటాయి. వాటిమీద వారిపేరు పుట్టిన తేదీ చెక్కబడి వుంటాయి.

ఇక్కడ కూడా విందులూ ఉపన్యాసాలూ వున్నాయి. రెండు కూడామరొక విశేషం.

ఆగ్లాదకరంగా వున్నాయి.

పువ్వులు, పిల్లల ఆటవస్తువులు విక్రయింపబడే హాలులోకి మేము వెళ్లేసరికి ఆందోళన పడుతున్న ఒక యువకుడు వచ్